| SUBJECT CODE | SUBJECT | PAPER |
|---|---|---|
| **A-19-02** | **POLITICAL SCIENCE** | **II** |

| HALL TICKET NUMBER | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | |

| OMR SHEET NUMBER | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | |

| QUESTION BOOKLET NUMBER |
|---|
| |

| DURATION | MAXIMUM MARKS | NUMBER OF PAGES | NUMBER OF QUESTIONS |
|---|---|---|---|
| 1 HOUR 15 MINUTES | 100 | 24 | 50 |

This is to certify that, the entries made in the above portion are correctly written and verified.

**Candidates Signature**

**Name and Signature of Invigilator**

### Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested **to open the booklet and compulsorily examine it as below** :
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.

   **Example** : (A) (B) ● (D)

   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Answer Sheet given to you**. If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. **The candidate must handover the OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily** and must not carry it with you outside the Examination Hall. The candidate is allowed to take away the carbon copy of OMR Sheet and used Question paper booklet at the end of the examination.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

### అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము యాభై బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో <u>ఈ ప్రశ్నాపత్రమును తెరిచి కింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా</u> **<u>సరిచూసుకోండి</u>.**
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) **కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.**
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని కింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో కింద తెలిపిన విధంగా పూరించాలి.

   **ఉదాహరణ :** (A) (B) ● (D)

   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపనిని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. **పరీక్ష పూర్తయిన తర్వాత మీ OMR పత్రాన్ని తప్పనిసరిగా పరీక్ష పర్యవేక్షకుడికి ఇవ్వాలి.** వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్ళకూడదు. పరీక్ష పూర్తయిన తరువాత అభ్యర్థులు ప్రశ్న పత్రాన్ని, OMR పత్రం యొక్క కార్బన్ కాపీని తీసుకువెళ్ళవచ్చు.
10. **నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.**
11. **లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.**
12. **తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.**

DO NOT WRITE HERE

# POLITICAL SCIENCE
## రాజనీతిశాస్త్రము
## Paper – II
## పేపర్ – II

**1.** "Shanti Parva" of the <u>Mahabharat</u> narrates the duties of

(A) The ideal ruler

(B) The subject

(C) The Ministers of the State

(D) The civil society and intellectuals

**2.** Who proposed the idea of 'A chain of metropolises and satellites as the basis of the development of underdevelopment ?

(A) Rosa Luxemburg

(B) A.G. Frank

(C) R. Prebisch

(D) F.M. Cardoso

**3.** Match List–I with List–II and select the correct answer from the codes given below :

| **List – I** | **List – II** |
|---|---|
| I. Emergence of All India Muslim League | a. 1914 |
| II. Lucknow Pact | b. 1906 |
| III. Motilal Nehru Report | c. 1916 |
| IV. Komagatamaru Incident | d. 1928 |

**Codes :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | b | c | d | a |
| (B) | a | b | c | d |
| (C) | d | c | a | b |
| (D) | a | c | b | d |

**1.** మహాభారత గ్రంథంలోని 'శాంతి పర్వం' ఈ విధులను వివరిస్తుంది

(A) ఆదర్శ పాలకుని విధులను

(B) పాలితుల విధులను

(C) రాజ్యపు మంత్రుల విధులను

(D) పౌర సమాజం మరియు మేధావుల విధులను

**2.** ''ఒక మహానగరాలు మరియు ఉపగ్రహ (నివాసాల) గొలుసుకట్టు తిరోగమనపు అభివృద్ధికి పునాది అవుతుంది'' అని ప్రతిపాదించినదెవరు ?

(A) రోసా లక్సెంబర్గ్

(B) ఎ.జి. ఫ్రాంక్

(C) ఆర్. ప్రీబిస్చ్

(D) యఫ్. యం. కార్డోసో

**3.** సరియైన కోడును గుర్తించడం ద్వారా ఒకటవ పట్టికను రెండవ పట్టికతో జతపరుచుము

| **పట్టిక – I** | **పట్టిక – II** |
|---|---|
| I. అఖిల భారత ముస్లీం లీగ్ ఆవిర్భావం | a. 1914 |
| II. లక్నో ఒడంబడిక | b. 1906 |
| III. మోతీలాల్ నెహ్రూ నివేదిక | c. 1916 |
| IV. కామగతమరు సంఘటన | d. 1928 |

**కోడ్స్ :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | b | c | d | a |
| (B) | a | b | c | d |
| (C) | d | c | a | b |
| (D) | a | c | b | d |

**4.** The term neo-realism means

(A) marching ahead ignoring the dark realities of the world

(B) rebuilding the basic ideas of realism in a more scientific and refined way

(C) a belief that international politics is stable and progressive

(D) an assumption that human nature determines the course of international politics

**5.** The concept of "Bounded Rationality" has been criticized by

(A) Chester Barnard

(B) J.M. Gaus

(C) Herbert Simon

(D) Chris Argyris

**6.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). In the context of these two statements identify the correct code

**Assertion (A)** : Ambedkar argued that the Hindu scriptures do not reflect unified and coherent understanding of society and politics.

**Reason (R)** : They reflect strong cleavages within and across sects and tendencies in Vedic literature and Upanishadic thought.

**Codes :**

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R is not the correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

**4.** నవ్య ఉదారవాదం అనగా అర్థం

(A) ప్రపంచంలోని చేదు నిజాల్ని విస్మరించి ముందుకెళ్లడం

(B) యథార్థవాదపు పునాది భావాల్ని ఎక్కువ శాస్త్రీయంగా, నగిషీచెక్కిన పద్ధతిలో పునర్నిర్మాణం చేయుట

(C) అంతర్జాతీయ రాజకీయాలు నిలకడగలవి మరియు ప్రగతిశీలకమ్మైనవి అనే విశ్వాసం

(D) అంతర్జాతీయ రాజకీయాల ప్రస్థానాన్ని మానవ స్వభావం నిర్ధారిస్తుంది అనే ఊహ(న)

**5.** ''పరిమిత హేతుబద్ధతా'' భావనను విమర్శించినది

(A) చెస్టర్ బర్నార్డ్

(B) జె. యం. గాస్

(C) హెర్బర్ట్ సైమన్

(D) క్రిస్ అర్గిరిస్

**6.** ఈ క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన (Assertion A), రెండవది హేతువు (Reason R). వీటిని దృష్టిలో పెట్టుకొని దిగువనిచ్చిన కోడులలో సరియైన దానిని గుర్తింపుము

**ప్రతిపాదన (A)** : హైందవ ధార్మిక గ్రంథాలు ఒక ఏకీకృతమైన, విస్పష్టమైన సామాజిక, రాజకీయ అవగాహనను ప్రతిఫలించవని అంబేడ్కర్ వాదించాడు

**హేతువు (R)** : అవి వైదిక వాంఙ్మయంలోనూ, ఉపనిషత్తుల తాత్వికతలోనూ వివిధ శాఖలు ధోరణుల మధ్యన ప్రబలంగా గల చీలికలను ప్రతిఫలిస్తున్నాయి.

**కోడ్స్ :**

(A) A మరియు R రెండూ సరియైనవే మరియు R A కు సరియైన వివరణయే

(B) A మరియు R రెండూ సరియైనవే కాని R A కు సరియైన వివరణ కాదు

(C) A వాస్తవం కాని R తప్పు

(D) A తప్పు కాని R వాస్తవం

**7.** Find the correct sequence in the stages of revolution by identifying the correct code

I. Overt demonstrations

II. Capture of government

III. Organisational activity

IV. Removal of old regime

**Codes :**

(A) IV, I, II, III

(B) I, II, III, IV

(C) III, I, II, IV

(D) III, II, I, IV

**8.** The Constituent Assembly of India comprised of

(A) 292 members from British Provinces, 4 from Chief Commissionaires and 93 from Princely States

(B) 294 members from British Provinces, 4 from Chief Commissionaires and 91 from Princely States

(C) 291 members from British Provinces, 3 from Chief Commissionaires and 95 from Princely States

(D) 292 members from British Provinces, 5 from Chief Commissionaires and 92 from Princely States

**7.** సరియైన కోడును గుర్తించడం ద్వారా విప్లవ పథంలోని దశల వరుస క్రమాన్ని తెలుపండి

I. బహిరంగ ప్రదర్శనలు

II. ప్రభుత్వాన్ని చేజిక్కించుకోవడం

III. వ్యవస్థా నిర్మాణ చర్య

IV. పాత పాలనా వ్యవస్థ తొలగింపు

**కోడ్స్ :**

(A) IV, I, II, III

(B) I, II, III, IV

(C) III, I, II, IV

(D) III, II, I, IV

**8.** భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యత్వం ఇలా ఉండేది

(A) 292 సభ్యులు బ్రిటిష్ ప్రావిన్సుల నుండి, నలుగురు ముఖ్య కమిషనేర్లు మరియు 93 సభ్యులు సంస్థానాల నుండి

(B) 294 సభ్యులు బ్రిటిష్ ప్రావిన్సుల నుండి, నలుగురు ముఖ్య కమిషనేర్లు మరియు 91 సభ్యులు సంస్థానాల నుండి

(C) 291 సభ్యులు బ్రిటిష్ ప్రావిన్సుల నుండి, ముగ్గురు ముఖ్య కమిషనేర్లు మరియు 95 సభ్యులు సంస్థానాల నుండి

(D) 292 సభ్యులు బ్రిటిష్ ప్రావిన్సుల నుండి, అయిదు గురు ముఖ్య కమిషనేర్లు మరియు 92 సభ్యులు సంస్థానాల నుండి

9. Which of the following is/are the correct attributes of Game Theory ?

I. Parties in international affairs indulge in bringing leverage and end conflicts.

II. Parties in conflict move rationally to gain maximum benefits.

III. Parties have two or more choices and the result is based on the choice used.

IV. Conflicting parties have noble nature and believe in nobility of others.

Select the correct answer :

**Codes :**

(A) I and II are correct

(B) II and III are correct

(C) III and IV are correct

(D) I and III are correct

10. Which of the following is not a function of Staff Agency ?

(A) Advising

(B) Planning

(C) Achieving goals

(D) Consultation

11. This consists of two Lists of statements and the candidate has to match an item in one list with an item in the other by choosing the correct code.

| **List – I (Thinkers)** | **List – II (Theories)** |
|---|---|
| I. Marx | 1. Theory of Imperialism |
| II. Lenin | 2. Theory of Continuous Revolution |
| III. Hegel | 3. Theory of Pauperization |
| IV. Mao | 4. Theory of State as March of God on Earth |

**Codes :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 2 | 3 |
| (B) | 3 | 1 | 4 | 2 |
| (C) | 4 | 2 | 1 | 3 |
| (D) | 2 | 3 | 4 | 1 |

9. గేమ్ సిద్ధాంతం లక్షణాల్లో క్రింద సూచించిన వాటిలో ఏవి సరియైనవో సరియైన కోడును గుర్తించడం ద్వారా తెలుపుము

I. అంతర్జాతీయ వ్యవహారాల్లో భిన్న పక్షాలు వాటి బలాబలాల సమీకరణల (leverage) ద్వారా ఘర్షణల్ని పరిష్కరించ చూస్తాయి

II. ఘర్షణలో ఉన్న పక్షాలు హేతుబద్ధంగా వ్యవహరించి గరిష్టమైన ప్రయోజనం పొందే విధంగా కదులుతాయి

III. ప్రతీ పక్షానికి రెండో, మూడో ప్రత్యామ్నాయ మార్గాలుంటాయి మరియు అంతిమ ఫలితం ఎంచుకున్న ప్రత్యామ్నాయం పై ఆధారపడి ఉంటుంది

IV. ఘర్షణలో ఉన్న పక్షాలు ఉదాత్త స్వభావంగలవిగా ఉండి ఇతర పక్షాలూ ఉదాత్తమైనవే అని విశ్వసిస్తాయి.

**కోడ్స్ :**

(A) I మరియు II సరియైనవి

(B) II మరియు III సరియైనవి

(C) III మరియు IV సరియైనవి

(D) I మరియు III సరియైనవి

10. క్రింది వాటిలో స్టాఫ్ ఏజన్సీ విధి కానిదేది ?

(A) సలహాలివ్వడం

(B) ప్రణాళీకరణ

(C) గమ్యాల్ని చేరుకోవడం

(D) సంప్రదింపులు

11. సరియైన కోడును గుర్తించడం ద్వారా పట్టిక ఒకటిలోని అంశాలను రెండవ పట్టికలోని అంశాలతో జతపర్చండి.

| **పట్టిక – I (తత్త్వవేత్తలు)** | **పట్టిక – II (సిద్ధాంతాలు)** |
|---|---|
| I. మార్క్స్ | 1. సామ్రాజ్యవాద సిద్ధాంతము |
| II. లెనిన్ | 2. నిరంతర విప్లవం సిద్ధాంతము |
| III. హెగెల్ | 3. దరిద్రీకరణ సిద్ధాంతము |
| IV. మావో | 4. భూమి పై భగవంతుని ప్రస్థానమే రాజ్యము అనే సిద్ధాంతం |

**గుర్తులు :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 2 | 3 |
| (B) | 3 | 1 | 4 | 2 |
| (C) | 4 | 2 | 1 | 3 |
| (D) | 2 | 3 | 4 | 1 |

**12.** Which of the following constitutes the basis of the legitimacy of a government in modern times ?

a. Ideology

b. Popular Elections

c. Constitutional Government

d. Charismatic Leadership

**Codes :**

(A) only a (B) only b

(C) only c (D) both b and c

**13.** This consists of two lists of names of books and their authors. The candidate has to match an item in one list with an item in the other.

| **List – I (Name of Book)** | **List – II (Name of Author)** |
|---|---|
| I. Working a Constitution : The Indian Experience | 1. Frankel F. and M.S.A. Rao |
| II. In Pursuit of Lakshmi : The Political Economy of the Indian State | 2. Granville Austin |
| III. Dominance and State Power in Modern India | 3. Rudolphs Lloyd and Susanne |
| IV. Democracy without Associations | 4. Pradeep Chibber |

**Codes :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 3 | 2 | 1 | 4 |

**12.** ఆధునిక కాలంలో ఒక ప్రభుత్వపు న్యాయసమ్మతి (legitimacy)కి పునాదివంటి అంశం/అంశాలు ఏమిటి ?

a. భావజాలం

b. సార్వత్రిక (Popular) ఎన్నికలు

c. రాజ్యాంగబద్ధ ప్రభుత్వము

d. సమ్మోహనాత్మక నాయకత్వము

**కోడ్స్ :**

(A) a మాత్రమే (B) b మాత్రమే

(C) c మాత్రమే (D) b మరియు c రెండూ

**13.** సరియైన కోడును గుర్తించడం ద్వారా ఒకటవ పట్టికలోని గ్రంథాలతో రెండవ పట్టికలోని గ్రంథకర్త (ల) పేరుతో జతపరుచుము

| **పట్టిక – I (గ్రంథంపేరు)** | **పట్టిక – II (గ్రంథకర్త పేరు/పేర్లు)** |
|---|---|
| I. వర్కింగ్ ఎ కాన్ స్టిట్యూషన్ : ద ఇండియన్ ఎక్స్‌పీరియన్స్ | 1. యఫ్. ఫ్రాంకెల్ మరియు యం.ఎస్.ఎ. రావ్ |
| II. ఇన్ పర్సూట్ ఆఫ్ లక్ష్మి : ద పొలిటికల్ ఎకానమీ ఆఫ్ ద ఇండియన్ స్టేట్ | 2. గ్రాన్‌విల్ ఆస్టిన్ |
| III. డామినెన్స్ అండ్ స్టేట్ పవర్ ఇన్ మోడర్న్ ఇండియా | 3. లాయిడ్ రుడాల్ఫ్ మరియు సుజాన్ రుడాల్ఫ్ |
| IV. డిమాక్రసీ విదౌట్ అసోషియేషన్స్ | 4. ప్రదీప్ చిబ్బర్ |

**కోడ్స్ :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 1 | 3 | 2 | 4 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 1 | 2 | 4 | 3 |
| (D) | 3 | 2 | 1 | 4 |

14. Arrange the following in correct ascending chronological order :

I. Mohamed Morsi became President of Egypt

II. Vladimir Putin became President of Russia for the first time

III. Benazir Bhutto became Prime Minister of Pakistan for the first time

IV. Lech Walesa became President of Poland

Select from the following alternatives.

**Codes :**

(A) I – III – IV – II

(B) II – III – I – IV

(C) III – IV – II – I

(D) IV – I – III – II

15. Which of the following are true characteristics of Simon's 'Administrative Man' ?

1) He is satisfied with 'good enough' solutions.

2) He recognizes that the world he perceives is the simplified version of the real world.

3) He makes his choice after examining all possible alternatives.

4) He can predict all possible consequences of all possible alternatives.

**Codes :**

(A) 1 and 4

(B) 1 and 2

(C) 2 and 4

(D) 3 and 4

14. క్రింది వాటి సరియైన ఆరోహణా క్రమాన్ని సరియైన కోడును గుర్తించడం ద్వారా తెలుపుము

I. మహమ్మద్ మోర్సీ ఈజిప్టు ప్రధాని అయ్యాడు

II. వ్లాడిమిర్ పుతిన్ తొలిసారి రష్యా అధ్యక్షుడు అయ్యాడు

III. బెనజీర్ భుట్టో తొలి సారి పాకిస్థాన్ ప్రధానమంత్రి అయ్యింది

IV. లెచ్ వలేసా పోలెండు అధ్యక్షుడు అయ్యాడు

కోడ్స్ :

(A) I – III – IV – II

(B) II – III – I – IV

(C) III – IV – II – I

(D) IV – I – III – II

15. క్రింది వాటిలో సైమన్ 'పాలనా మానవుని' వాస్తవ లక్షణాలేమిటో సరియైన కోడును గుర్తించడం ద్వారా తెలుపుము

1) 'తగినంత మంచి' పరిష్కారాలతో అతడు తృప్తి పొందుతాడు

2) ఆయనకు స్ఫురించిన ప్రపంచం వాస్తవ ప్రపంచానికి ఒక సరళీకృతరూపం అని గుర్తిస్తాడు

3) సాధ్యమైనన్ని ప్రత్యామ్నాయాల్ని పరిశీలించిన తర్వాతనే ఆయన తన ఎంపిక చేస్తాడు

4) ఆయన అన్ని ప్రత్యామ్నాయాల యొక్క అన్ని పర్యవసానాలను ముందే ఊహించగలడు

కోడ్స్ :

(A) 1 మరియు 4

(B) 1 మరియు 2

(C) 2 మరియు 4

(D) 3 మరియు 4

**16.** Match the List–I with List–II by choosing the correct code.

| List – I (Thinker) | List – II (Philosophical Position) |
|---|---|
| I. Jeremy Bentham | 1. "All philosophy is its own time apprehended in thought". |
| II. Karl Marx | 2. "The true virtue of human beings is fitness to live together as equals". |
| III. J.S. Mill | 3. "Pursuit of pleasure and avoidance of pain are the ends the legislator has in view". |
| IV. Hegel | 4. "His historicism was some kind of metaphysical mystery". |

**Codes :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 3 | 4 | 2 | 1 |
| (B) | 4 | 1 | 2 | 3 |
| (C) | 2 | 3 | 1 | 4 |
| (D) | 1 | 2 | 4 | 3 |

**17.** Identify the branch of comparative politics which examines the formal and informal mechanisms by which political attitudes are inculcated

(A) Political Culture

(B) Political Modernisation

(C) Political Socialisation

(D) Political Development

**16.** సరియైన కోడును గుర్తించడం ద్వారా ఒకటవ పట్టికను రెండవ పట్టికతో జత పరచండి

| పట్టిక – I (తత్త్వవేత్త) | పట్టిక – II (తాత్విక వాదన) |
|---|---|
| I. జెరిమి బెంథాం | 1. "తత్త్వశాస్త్రం సమస్తం దాని సమకాలీన కాలంలో హస్తగతమైన తాత్త్వికతయే" |
| II. కార్ల్ మార్క్స్ | 2. "సమానులుగా సహజీవనం చేయుటకు యోగ్యులుగా ఉండగలగడమే అచ్చమైన మానవ సుగుణం" |
| III. జె.యస్.మిల్. | 3. "శాసనకర్త ముందుండే గమ్యాలు రెండు. అవి సంతోషాన్ని పెంచడం, బాధను నివారించడం". |
| IV. హెగెల్ | 4. "ఈ చారిత్రకత ఒక విధమైన ఆదిభౌతిక రహస్యంగా" ఉండేది |

**కోడ్స్ :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 3 | 4 | 2 | 1 |
| (B) | 4 | 1 | 2 | 3 |
| (C) | 2 | 3 | 1 | 4 |
| (D) | 1 | 2 | 4 | 3 |

**17.** తులనాత్మక రాజకీయ శాస్త్రంలో రాజకీయ దృక్పథాలకు ప్రోదిచేసే లాంఛన, లాంఛనేతర కారకాల్ని పరిశీలించే తులనాత్మక రాజనీతి శాస్త్ర విభాగం పేరు

(A) రాజకీయ సంస్కృతి

(B) రాజకీయ ఆధునీకరణ

(C) రాజకీయ సమాజీకరణం

(D) రాజకీయ అభివృద్ధి

**18.** In which Part and Article of the Constitution are the Fundamental Duties mentioned ?

(A) Part IV and Article 51

(B) Part III and Article 51

(C) Part IV(A) and Article 51(A)

(D) Part III(A) and Article 51(A)

**19.** Match the Leader with the Organization/ Political Party

| **Leaders** | **Organisation/Party** |
|---|---|
| I. Lech Walesa | 1. Freedom and Justice Party |
| II. Hafez al-Assad | 2. Likud |
| III. Mohamed Morsi | 3. Ba'ath Party |
| IV. Benjamin Netanyahu | 4. Solidarity |

Select from the following alternatives :

**Codes :**

| | **I** | **II** | **III** | **IV** |
|---|---|---|---|---|
| (A) | 2 | 1 | 4 | 3 |
| (B) | 4 | 3 | 1 | 2 |
| (C) | 3 | 1 | 2 | 4 |
| (D) | 4 | 2 | 1 | 3 |

**20.** Which of the following are the approaches to the study of Public Administration ?

1. Historical approach
2. Philosophical approach
3. Legal approach
4. Functional approach
5. Behavioural approach

**Codes :**

(A) 1, 3 and 4 (B) 2, 4 and 5

(C) 1, 2, 3 and 5 (D) 1, 2, 4 and 5

**18.** రాజ్యాంగంలోని ఏ విభాగం మరియు ప్రకరణంలో ప్రాథమిక విధుల ప్రస్తావన ఉంది ?

(A) విభాగం IV మరియు ప్రకరణం 51

(B) విభాగం III మరియు ప్రకరణం 51

(C) విభాగం IV(A) మరియు ప్రకరణం 51(A)

(D) విభాగం III(A) మరియు ప్రకరణం 51(A)

**19.** సరియైన కోడును గుర్తించడం ద్వారా నాయకున్ని సంబంధిత వ్యవస్థ లేక పార్టీతో జతపరచండి.

| **నాయకులు** | **వ్యవస్థ/పార్టీ** |
|---|---|
| I. లెచ్ వలేసా | 1. ఫ్రీడం అండ్ జస్టిస్ పార్టీ |
| II. హాఫేజ్-అల్-అసద్ | 2. లికుడ్ |
| III. మహమ్మద్ మోర్సీ | 3. బాత్ పార్టీ |
| IV. బెంజమిన్ నెతాన్యాహు | 4. సాలిడారిటీ |

క్రింది వానిలో సరియైన పర్యాయాలు గుర్తించుము.

**కోడ్స్ :**

| | **I** | **II** | **III** | **IV** |
|---|---|---|---|---|
| (A) | 2 | 1 | 4 | 3 |
| (B) | 4 | 3 | 1 | 2 |
| (C) | 3 | 1 | 2 | 4 |
| (D) | 4 | 2 | 1 | 3 |

**20.** క్రింది వాటిలో ప్రభుత్వపాలనాధ్యయానికి సంబంధించిన దృక్పథాలేమిటో సరియైన కోడును గుర్తించడం ద్వారా తెలుపుము

1. చారిత్రక దృక్పథము
2. తాత్విక దృక్పథము
3. చట్ట దృక్పథము
4. విధుల దృక్పథము
5. ప్రవర్తనావాద దృక్పథము

**కోడ్స్ :**

(A) 1, 3 మరియు 4 (B) 2, 4 మరియు 5

(C) 1, 2, 3 మరియు 5 (D) 1, 2, 4 మరియు 5

21. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). Read the statements carefully and in the context of the above two statements, identify the correct answer from the codes given below.

**Assertion (A)** : Rawls argued that even in a well ordered society serious violations of justice occurred.

**Reason (R)** : Citizens felt it was their duty to obey the laws enacted by the legislative majority in order to defend their liberties.

**Codes :**

(A) Both (A) and (R) are individually true and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true, but (R) is false

(D) (A) is false, but (R) is true

22. Who said, "The Bureaucrats are the Jesuits and Theologians of the State" ?

(A) Saint Aquinas

(B) Saint Augustine

(C) Max Weber

(D) Karl Marx

23. About the office of the President of India who said, "The Constitution wants to create neither a real executive nor a mere figurehead, but a head that neither reigns nor governs : it wants to create a great figurehead..." ?

(A) Dr. B.R. Ambedkar

(B) Dr. Rajendra Prasad

(C) Dr. K.M. Munshi

(D) Jawaharlal Nehru

21. ఈ క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన Assertion(A), రెండవది హేతువు Reason (R). వీటిని దృష్టిలో పెట్టుకొని దిగువనిచ్చిన కోడులలో సరియైన దానిని గుర్తింపుము

**ప్రతిపాదన (A)** : ఒక సువ్యవస్థితమైన సమాజంలో కూడా తీవ్రమైన న్యాయ సంబంధ ఉల్లంఘనలు జరిగినాయని రాల్స్ వాదించాడు

**హేతువు (R)** : పౌరులు వారి స్వేచ్ఛలను పరిరక్షించుకోవడానికై శాసనసభలోని మెజారిటీ రూపొందించిన శాసనాలను విధిగా పాటించాలని భావించారు

**కోడ్స్ :**

(A) (A) మరియు (R) విడివిడిగా చూసినప్పుడు సరియైనవే మరియు (R) (A) కు సరియైన వివరణయే

(B) (A) మరియు (R) విడివిడిగా చూసినప్పుడు సరియైనవే కాని (R), (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) సరియైనదే కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) సరియైనది

22. ''బ్యూరోక్రాట్లు జేసూట్లు మరియు మత రాజ్య శాస్త్రజ్ఞులు'' అని అన్నదెవరు ?

(A) సేంట్ అక్వినాస్

(B) సేంట్ ఆగస్టీన్

(C) మాక్స్ వెబర్

(D) కార్ల్ మార్క్స్

23. భారత రాష్ట్రపతిని గురించి ''రాజ్యాంగం ఒక యధార్థ కార్య నిర్వాహకున్ని గాని కేవలం ఒక నామ మాత్రపు పేరుకు పెద్దను గాని ఏర్పాటు చేయాలనుకోవడంలేదు. కాని పాలనగాని రాజ్యంగాని చేయని ఒక మహానామ మాత్రపు పెద్దను ఏర్పాటు చేయాలని ఆశిస్తున్నది'' అని చెప్పినదెవరు ?

(A) డా॥ బి. ఆర్. అంబేడ్కర్

(B) డా॥ రాజేంద్రప్రసాద్

(C) డా॥ కె. యం. మున్షీ

(D) జవహర్‌లాల్ నెహ్రూ

24. Which one of the following pairs is correctly matched ?

(A) Contingency model of leadership-Victor Vroom

(B) Life cycle approach to leadership - Blake and Mouton

(C) Path-Goal theory of leadership - Martin Evans and Robert House

(D) Managerial Grid-Hersey and Blanchard

25. The APEC

(A) is a regional forum dealing with trade in Asia-Pacific region, which includes 21 countries and some regional organisations

(B) is a regional security system for Asia-Pacific region

(C) is a cartel engaged in production and selling of natural metals

(D) is an agency of UN entrusted with democratization of countries ravaged by internal war

26. Match List–I with List–II by identifying the correct code

| List – I (Authors) | List – II (Books) |
|---|---|
| I. Theda Skocpol | 1. <u>Justice: What's the Right Thing to do</u> |
| II. Robert D. Putnam | 2. <u>Political Power and Social Classes</u> |
| III. Michael Sandel | 3. <u>Making Democracy Work</u> |
| IV. N. Poulantza | 4. <u>State and Social Revolution</u> |

**Codes :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 3 | 1 | 2 | 4 |
| (C) | 1 | 4 | 3 | 2 |
| (D) | 2 | 3 | 4 | 1 |

24. క్రిందివాటిలో సరియైన విధం జత చేసినదేది ?

(A) నాయకత్వంలో కంటింజెన్సీ నమూనా -విక్టర్ రూం

(B) నాయకత్వంలో జీవిత చక్ర దృక్పథం - బ్లేక్ మరియు మౌటన్

(C) నాయకత్వంలో దారి–గమ్యం (path-goal) సిద్ధాంతం – మార్టిన్ ఇవాన్స్ మరియు రాబర్ట్ హౌజ్

(D) మేనేజీరియల్ గ్రిడ్ – హర్షే మరియు బ్లంచర్డ్

25. APEC అనగా

(A) 21దేశాలు, కొన్ని ప్రాంతీయ సంస్థలతో కూడి ఆసియా–పసిఫిక్ ప్రాంత వాణిజ్యానికి సంబంధించిన ఒక ప్రాంతీయ వేదిక

(B) ఆసియా–పసిఫిక్ ప్రాంత్యపు ప్రాదేశిక రక్షణ వ్యవస్థ

(C) ప్రకృతిక లోహాల ఉత్పత్తి, అమ్మకానికి సంబంధించిన ఒక కార్టెల్(cartel)

(D) అంతర్గతయుద్ధాల మూలంగా దెబ్బ తిన్న దేశాల ప్రజాస్వామ్యీకరణకు సంబంధించిన విధిని నిర్వర్తించే ఒక UN ఏజన్సీ

26. సరియైన కోడును గుర్తించడం ద్వారా పట్టిక ఒకటిని రెండవ పట్టికతో జత చేయుము

| పట్టిక – I (గ్రంథకర్తలు) | పట్టిక – II (గ్రంథాలు) |
|---|---|
| I. తెడా స్కాక్‌పాల్ | 1. జస్టిస్: వాట్స్ ద రైట్ తింగ్ టు డు |
| II. రాబర్ట్ డి. పుట్నం | 2. పొలిటికల్ పవర్ అండ్ సోషల్ క్లాసెస్ |
| III. మైకెల్ సాండెల్ | 3. మేకింగ్ డిమాక్రసీ వర్క్ |
| IV. యన్. పోలాంజా | 4. స్టేట్ అండ్ సోషల్ రెవల్యూషన్ |

**కోడ్స్ :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 3 | 1 | 2 | 4 |
| (C) | 1 | 4 | 3 | 2 |
| (D) | 2 | 3 | 4 | 1 |

27. This consists of two lists of statements, and the candidate has to match an item in one list with an item in the other.

| List – I (Basic Features of Political Party) | List – II (Type of Political Party) |
|---|---|
| I. Politically active elite providing ideological leadership | 1. Catch all Party |
| II. Stress on recruitment and organisation | 2. Revolutionary Party |
| III. Build up coalitions of support | 3. Mass Party |
| IV. Overthrow existing constitutional structure | 4. Cadre Party |

**Codes :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 2 | 4 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 1 | 2 | 3 | 4 |

28. Which group of States have a bicameral legislature ?

(A) Rajasthan, Uttar Pradesh, Karnataka, Tamil Nadu

(B) Bihar, Jammu and Kashmir, Uttar Pradesh, Karnataka

(C) Bihar, Uttar Pradesh, Andhra Pradesh, Goa

(D) Rajasthan, Jammu and Kashmir, Tamil Nadu, Karnataka

27. సరియైన కోడును గుర్తించడం ద్వారా ఒకటవ పట్టికను రెండవ పట్టికతో జతపరచుము

| పట్టిక – I (రాజకీయ పార్టీ మౌళిక లక్షణాలు) | పట్టిక – II (రాజకీయ పార్టీల రకాలు) |
|---|---|
| I. భావజాల నాయకత్వం వహించే రాజకీయంగా క్రియాశీలురయిన శిష్టులు | 1. అందరినీ తీసుకొనే పార్టీ |
| II. భర్తీ మరియు వ్యవస్థీకరణకు ప్రాధాన్యతనివ్వడం | 2. విప్లవ పార్టీ |
| III. మద్ధతుదారులను కూడగట్టడం | 3. జన బాహుళ్యపు పార్టీ |
| IV. ప్రస్తుత రాజ్యాంగ నిర్మాణాన్ని కూలదోయడం | 4. కాడర్ పార్టీ |

**కోడ్స్ :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 1 | 2 |
| (B) | 2 | 4 | 1 | 3 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 1 | 2 | 3 | 4 |

28. క్రింది వాటిలో ఏ రాష్ట్రాల సమూహానికి ఉభయ సభల శాసన శాఖ ఉన్నది ?

(A) రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, కర్నాటక, తమిళనాడు

(B) బీహార్, జమ్మూ–కాశ్మీర్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక

(C) బీహార్, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, గోవా

(D) రాజస్థాన్, జమ్మూ–కాశ్మీర్, తమిళనాడు, కర్నాటక

**29.** Match List–I with List–II and select the correct answer from the codes :

| List – I | List – II |
|---|---|
| A) Hierarchy | 1) Flow of Authority |
| B) Span of Control | 2) One single boss |
| C) Delegation | 3) Through proper channel |
| D) Unity of command | 4) Supervision |

**Codes :**

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 4 | 2 | 1 | 3 |
| (B) | 3 | 4 | 1 | 2 |
| (C) | 4 | 3 | 2 | 1 |
| (D) | 2 | 1 | 3 | 4 |

**30.** The role of the mediator in international conflict is

(A) to facilitate negotiations between conflicting states leading eventually to resolution of conflict

(B) to listen to both sides and determine who is right

(C) to act as a buffer between conflicting states and prevent war

(D) to take military action against the aggressor

**31.** Doctrine of Self Restraint and Doctrine of Activism arose in the context of

(A) Prime Ministerial functioning in UK

(B) Functioning of Parliament in India

(C) Delegated Legislation in France

(D) Judicial Decision Making in U.S.

**29.** సరియైన కోడును గుర్తించడం ద్వారా ఒకటవ పట్టికను రెండవ పట్టికతో జతపరచుము

| పట్టిక – I | పట్టిక – II |
|---|---|
| A) క్రమానుగత శ్రేణి | 1) అధికార ప్రవాహము |
| B) నియంత్రణావధి | 2) ఒకే ఒక్క అధిపతి |
| C) అధికార దత్తత | 3) ఉచిత మార్గం ద్వారా |
| D) ఆజ్ఞా ఏకత్వము | 4) పర్యవేక్షణ |

**కోడ్స్ :**

| | A | B | C | D |
|---|---|---|---|---|
| (A) | 4 | 2 | 1 | 3 |
| (B) | 3 | 4 | 1 | 2 |
| (C) | 4 | 3 | 2 | 1 |
| (D) | 2 | 1 | 3 | 4 |

**30.** అంతర్జాతీయ వివాదాల్లో మధ్యవర్తి పాత్ర ఇలా ఉంటుంది

(A) వివాదం సమసిపోయే విధంగా వైరి రాజ్యాల మధ్యన సంప్రదింపుల్ని సానుకూలపరచడం

(B) రెండు పక్షాలవాదనలు విని ఎవరిది ఒప్పో నిర్ధారించడం

(C) వైరి రాజ్యాల మధ్యన సామరస్యాన్ని పెంచి యుద్ధాన్ని ఆపడం

(D) దురాక్రమణ చేస్తున్న దేశానికి వ్యతిరేకంగా సైనిక చర్య తీసుకోవడం

**31.** ఆత్మనిగ్రహ నియమా, క్రియాశీలత నియమాలు ఈ నేపథ్యంలో రూపుదాల్చాయి

(A) యు.కె.లో ప్రధానమంత్రి పనితీరు

(B) భారతదేశంలో పార్లమెంటు పనితీరు

(C) ఫ్రాన్సులోని దత్త శాసన నిర్మాణం

(D) అమెరికాలో న్యాయ శాఖ నిర్ణయీకరణ విధానం

**32.** Match List–I with List–II and select the correct answer from the codes given below :

| List – I (Phases of Panchayati Raj) | List – II (Years) |
|---|---|
| i) Phase of ascendancy | a. 1969-1983 |
| ii) Phase of stagnation | b. 1959-1964 |
| iii) Phase of decline | c. 1965-1969 |
| iv) Phase of revival | d. 1983-1989 |

**Codes :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | a | b | d | c |
| (B) | b | a | c | d |
| (C) | b | c | a | d |
| (D) | c | d | b | a |

**33.** Arrange the following stages in the recruitment process in proper order :

1) Selection
2) Appointment
3) Placement
4) Certification
5) Probation
6) Orientation

**Codes :**

(A) 1, 4, 2, 6, 3, 5

(B) 4, 1, 2, 6, 3, 5

(C) 4, 1, 2, 5, 3, 6

(D) 1, 2, 4, 6, 3, 5

**32.** సరియైన కోడును గుర్తించడం ద్వారా ఒకటవ పట్టికలోని అంశాలను రెండవ పట్టికలోని అంశాలతో జతచేయుము

| పట్టిక – I (పంచాయతీరాజ్ దశలు) | పట్టిక – II (సంవత్సరాలు) |
|---|---|
| i) ఆరోహణా క్రమదశ | a. 1969-1983 |
| ii) స్థబ్ధత దశ | b. 1959-1964 |
| iii) పతన దశ | c. 1965-1969 |
| iv) పునరుద్ధరణ దశ | d. 1983-1989 |

**కోడ్స్ :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | a | b | d | c |
| (B) | b | a | c | d |
| (C) | b | c | a | d |
| (D) | c | d | b | a |

**33.** సరియైన కోడును గుర్తించడం ద్వారా భర్తీ ప్రక్రియలో వివిధ దశల్ని క్రమపద్ధతిలో పేర్చుము

1) ఎంపిక
2) నియామకం
3) స్థాననిర్దేశం
4) ధృవీకరణ
5) ప్రొబేషను
6) (ఉద్యోగ) పరిచయం

**కోడ్స్ :**

(A) 1, 4, 2, 6, 3, 5

(B) 4, 1, 2, 6, 3, 5

(C) 4, 1, 2, 5, 3, 6

(D) 1, 2, 4, 6, 3, 5

**34.** Given below are 2 statements, one labelled as Assertion (A) and the other as Reason (R)

**Assertion (A)** : The State is the Executive of the Ruling class, according to Marx.

**Reason (R)** : Ruling class uses the State as its instrument to dominate society.

In the context of the above two statements which one of the following is correct ?

**Codes :**

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R is not the correct explanation of A

(C) A is true, but R is false

(D) A is false, but R is true

**35.** Match List–I with List–II and select the correct answer from the codes given below :

| **List – I (Name of State)** | **List – II (Name of Political Party)** |
|---|---|
| I. Uttar Pradesh | a. KCM |
| II. Jammu and Kashmir | b. RLD |
| III. Kerala | c. SDF |
| IV. Sikkim | d. PDP |

**Codes :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | c | a | b | d |
| (B) | a | b | c | d |
| (C) | b | c | a | d |
| (D) | b | d | a | c |

**34.** క్రింద రెండు ప్రకటనలివ్వబడినవి అవి ఒకటి ప్రతిపాదన (Assertion A) రెండవది హేతువు (Reason R). వీటిని దృష్టిలో పెట్టుకొని దిగువనిచ్చిన కోడులలో సరియైన దానిని గుర్తించుము.

**ప్రతిపాదన (A)** : మార్క్స్ ప్రకారం రాజ్యం అనేది పాలకవరపు కార్య నిర్వాహకశాఖ

**హేతువు (R)** : సమాజం పై పెత్తనం చలాయించడానికి గాను పాలకవర్గం చేతుల్లో ఉన్న సాధనమే రాజ్యం

**కోడ్స్ :**

(A) A మరియు R రెండూ సరియైనవే మరియు R A కు సరియైన వివరణ

(B) A మరియు R రెండూ సరియైనవే కాని R A కు సరియైన వివరణ కాదు

(C) A సరియైనదే కాని R తప్పు

(D) A తప్పు కాని R సరియైనది

**35.** సరియైన కోడును గుర్తించడం ద్వారా ఒకటవ పట్టికను రెండవ పట్టికతో జతచేయుము

| **పట్టిక – I (రాష్ట్రం పేరు)** | **పట్టిక – II (రాజకీయపార్టీ పేరు)** |
|---|---|
| I. ఉత్తరప్రదేశ్ | a. KCM |
| II. జమ్మూ కాశ్మీరు | b. RLD |
| III. కేరళ | c. SDF |
| IV. సిక్కిం | d. PDP |

**కోడ్స్ :**

| | I | II | III | IV |
|---|---|---|---|---|
| (A) | c | a | b | d |
| (B) | a | b | c | d |
| (C) | b | c | a | d |
| (D) | b | d | a | c |

**36.** Arrange the following stages of Budgetary process in sequence :

1) Enactment of Budget

2) Implementation of Budget

3) Preparation of Budget

4) Presentation of Budget

5) Post Budget Control

**Codes :**

(A) 3, 4, 1, 2 and 5

(B) 1, 3, 4, 5 and 2

(C) 2, 4, 1, 3 and 5

(D) 4, 1, 3, 5 and 2

**37.** Which of the following statements is/are correct ?

I. International integration refers to gradual upward shifting of sovereignty from State to regional or global structure.

II. Economic interdependence dilutes feelings of nationalism and promotes functional technical organization.

III. More economic integration leads to greater security threats.

IV. Integrated superstructure will always have internal imbalance with the existence of core countries and periphery.

Find the correct answer.

**Codes :**

(A) I, II and III are correct

(B) Only I is correct

(C) II and III are correct

(D) I, II and IV are correct

**36.** సరియైన కోడును గుర్తించడం ద్వారా బడ్జెటు ప్రక్రియలోని దశలను వరుస క్రమంలో పేర్చుము

1) బడ్జెటు ఆమోదం

2) బడ్జెటు అమలు

3) బడ్జెటు తయారీ

4) బడ్జెటు నివేదన/ప్రతిపాదన

5) బడ్జెటు అనంతర నియంత్రణ

**కోడ్స్ :**

(A) 3, 4, 1, 2 మరియు 5

(B) 1, 3, 4, 5 మరియు 2

(C) 2, 4, 1, 3 మరియు 5

(D) 4, 1, 3, 5 మరియు 2

**37.** క్రింది ప్రకటనల్లో ఏది/ఏవి ఒప్పో సరియైన కోడును గుర్తించడం ద్వారా తెలుపుము

I. అంతర్జాతీయ సమైఖ్యత అనగా సార్వభౌమాధికారాన్ని రాజ్యం నుండి నెమ్మదిగా ప్రాంతీయ సంస్థలకు, ప్రపంచ సంస్థలకు పైదిశగా బదిలీ చేయడం

II. ఆర్థికంగా పరస్పరం ఆధారపడటంవల్ల జాతీయతా భావన పలుచబడటం మరియు విధుల సాంకేతిక వ్యవస్థీకరణ బలపడటం జరుగుతాయి

III. ఆర్థిక ఏకీకరణ (economic integration) పెరగడం మూలంగా భద్రతకు సంబంధించిన ముప్పు కూడా పెరుగుతుంది

IV. కొన్ని కేంద్రక దేశాలు, మరికొన్ని ఉపాంత దేశాలు (core countries and periphery) గా ఉండటం మూలంగా ఏకీకృత ఉపరితల నిర్మాణంలో అంతర్గత అసమతౌల్యత ఎప్పుడూ ఉంటూనే ఉంది

సరియైన సమాధానము ఎంచుకోండి.

**కోడ్స్ :**

(A) I, II మరియు III సరియైనవి

(B) కేవలం I మాత్రమే సరియైనది

(C) II మరియు III సరియైనవి

(D) I, II మరియు IV లు సరియైనవి

**38.** Which of the following delimits the authority of the organs of government and of the government itself in its totality ?

(A) Constitution

(B) Judiciary

(C) Union Government

(D) Central Legislature

**39.** Given below are two statements, one labelled as Assertion (A), and the other labelled as Reason (R). In the context of these two statements identify the correct code :

**Assertion (A)** : The judiciary in India is a deeply paradoxical institution.

**Reason (R)** : The courts have become extraordinarily powerful... With the exception of the Supreme Court, most of the institutions of the judiciary remain in a permanent state of crisis.

**Codes :**

(A) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)

(C) (A) is true, but (R) is false

(D) (A) is false, but (R) is true

**38.** క్రింది వాటిలో ఏది ప్రభుత్వం మొత్తం మరియు దాని విభిన్న అంగాలకు ఉండే అధికారాల హద్దులను స్పష్టపరుస్తుంది ?

(A) రాజ్యాంగము

(B) న్యాయ శాఖ

(C) యూనియన్ ప్రభుత్వము

(D) కేంద్రశాసన శాఖ

**39.** క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన (Assertion A), రెండవది హేతువు (Reason R) : వీటిని దృష్టిలో ఉంచుకొని సరియైన కోడును గుర్తించండి.

**ప్రతిపాదన (A)** : భారతదేశంలోని న్యాయ వ్యవస్థ అత్యంత అసంబద్ధమైన (paradoxical) వ్యవస్థ

**హేతువు (R)** : న్యాయస్థానాలు అత్యంత శక్తివంతమయినాయి.... సుప్రీంకోర్టును మినహాయిస్తే అనేక న్యాయసంబంధ సంస్థలు నిరంతర సంక్షోభంలో కూరుకపోయాయి

**కోడ్స్ :**

(A) (A) మరియు (R) రెండూ సరియైనవే మరియు (R) (A) కు సరియైన వివరణ

(B) (A) మరియు (R) రెండూ సరియైనవే కాని (R) (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) సరియైనదే కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) సరియైనదే

40. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). Read the statements carefully and in the context of the two statements, identify the correct answer from the codes given below.

**Assertion (A)** : In India, the Government provides for different kinds of mechanism for the settlement of disputes with its employees.

**Reason (R)** : Harmonious relations between employees and the employer lead to optimum output.

**Codes :**

(A) Both (A) and (R) are individually true and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true, but (R) is false

(D) (A) is false, but (R) is true

41. Decisions of International Court of Justice are binding on

(A) the parties in the dispute only

(B) all the States of world

(C) all members of UN

(D) all signatories to the Statute of the International Court of Justice

40. క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన(Assertion (A), రెండవది హేతువు (Reason (R). వీటిని దృష్టిలో ఉంచుకొని సరియైన కోడును గుర్తింపుము.

**ప్రతిపాదన (A)** : భారతదేశంలో ప్రభుత్వం ఉద్యోగులతో ఉన్న వివాదాల పరిష్కారానికి గాను వివిధ రకాలైన ఏర్పాట్లు చేసింది.

**హేతువు (R)** : ఉద్యోగులు–యజమానుల మధ్యన సామరస్య పూర్వక సంబంధాలున్నప్పుడు అభిలషనీయమైన ఉత్పత్తి జరుగుతుంది

**కోడ్స్ :**

(A) (A) మరియు (R) రెండూ విడివిడిగా సరియైనవే మరియు (R) (A) కు సరియైన వివరణ

(B) (A) మరియు (R) రెండు విడివిడిగా సరియైనవే కాని (R) (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) సరియైనదే కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) సరియైనదే

41. అంతర్జాతీయ న్యాయ స్థానం ఇచ్చిన తీర్పులు ఇవి విధిగా పాటించాలి .....

(A) కేవలం వివాదంలో ఉన్న పక్షాలు

(B) ప్రపంచంలోని అన్ని రాజ్యాలు

(C) ఐక్యరాజ్య సమితి సభ్యులందరు

(D) అంతర్జాతీయ న్యాయ స్థానానికి సంబంధించిన శాసనపత్రం పై సంతకం చేసిన అన్ని దేశాలు

42. Which one of the following is an input function according to the structural functional approach ?

(A) Rule Making

(B) Political Recruitment

(C) Rule Adjudication

(D) Rule Application

43. Given below are two statements, one labelled as Assertion (A), and the other labelled as Reason (R). In the context of these two statements identify the correct code.

**Assertion (A) :** India has tried to make its election free and fair.

**Reason (R) :** There should be complete ban on the use of caste and religious appeals in election campaign.

**Codes :**

(A) Both (A) and (R) are true and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are true but (R) is not the correct explanation of (A)

(C) (A) is true, but (R) is false

(D) (A) is false, but (R) is true

42. నిర్మితి–విధుల దృక్పథం ప్రకారం క్రింది వాటిలో పెట్టుబడి విధి ఏది ?

(A) నియమాల్ని రూపొందించడం

(B) రాజకీయ భర్తీ

(C) నియమాల న్యాయాన్యాయ విచక్షణ

(D) నియమాల్ని అమలు పరచటం

43. క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన (Assertion A), రెండవది హేతువు (Reason R). వీటిని దృష్టిలో ఉంచుకొని సరియైన కోడును గుర్తించండి.

**ప్రతిపాదన (A) :** భారతదేశం దాని ఎన్నికల్ని స్వేచ్ఛగానూ, న్యాయంగానూ జరిపే ప్రయత్నం చేసింది

**హేతువు (R) :** ఎన్నికల్లో కులమత ప్రస్తావనల్ని పూర్తిగా నిషేధించాలి

**కోడ్స్ :**

(A) (A) మరియు (R) రెండూ సరియైనవే మరియు (R) (A) కు సరియైన వివరణ

(B) (A) మరియు (R) రెండు సరియైనవే కాని (R) (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

44. Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). Read the statements carefully and in the context of the two statements, identify the correct answer from the codes given below.

**Assertion (A)** : Weber's conceptual frame work of bureaucracy cannot be understood properly without understanding his typology of authority systems.

**Reason (R)** : Weber called his formulation of bureaucracy as 'ideal type'.

**Codes :**

(A) Both (A) and (R) are individually true, and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true but (R) is not the correct explanation of (A)

(C) (A) is true, but (R) is false

(D) (A) is false, but (R) is true

45. Which of the following are the features of Dollar Diplomacy ?

I. Repeated dumping of the dollar against German Mark and Japanese Yen to achieve greater sales.

II. Hoarding of gold reserves in US banks to create crisis in world market.

III. Spending huge amount by US corporations on political blackmailing and to support armed interventions in other countries.

IV. Inducing developing countries to adopt capitalist way by managing their debts.

Select the correct alternative :

**Codes :**

(A) I, II and III (B) I, III and IV

(C) I and II (D) III and IV

44. క్రింద రెండు ప్రకటనలు ఇవ్వబడినవి. ఒకటి ప్రతిపాదన (Assertion A), రెండవది హేతువు (Reason R). వీటిని దృష్టిలో పెట్టుకొని సరియైన కోడును గుర్తించండి.

**ప్రతిపాదన (A)** : అధికార వ్యవస్థల వర్గీకరణను అర్థం చేసుకోకుండా వెబర్ ఉద్యోగిస్వామ్య భావనా చట్రాన్ని సరిగా అర్థం చేసుకోలేము

**హేతువు (R)** : వెబర్ తన ఉద్యోగిస్వామ్య సూత్రీకరణను 'ఆదర్శ నమూనా'గా పేర్కొన్నాడు

**కోడ్స్ :**

(A) (A) మరియు (R) విడివిడిగా రెండూ సరియైనవే మరియు (R) (A) కు సరియైన వివరణ

(B) (A) మరియు (R) విడివిడిగా రెండూ సరియైనవే కాని (R) (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

45. క్రింది వాటిలో డాలర్ దౌత్యం యొక్క లక్షణాలేవో సరియైన కోడును గుర్తించడం ద్వారా తెలుపండి

I. అమ్మకాలను పెంచడానికై జర్మన్ మార్కులకు, జపాను ఎన్‌లకు విరుద్ధంగా మాటి మాటికి డాలర్లను క్రుమ్మరించడం

II. అమెరికా బ్యాంకుల్లో బంగారు నిల్వల్ని దాచి ఉంచడం ద్వారా ప్రపంచ మార్కెట్లో సంక్షోభం సృష్టించడం

III. రాజకీయ బ్లాకుమెయిలింగు పై మరియు ఇతర దేశాల్లో సైనిక జోక్యం పై అమెరికన్ కంపెనీలు పెద్ద ఎత్తున ఖర్చులు పెట్టడం

IV. పెట్టుబడిదారీ పద్ధతిలో ఋణాల నిర్వహణ చేసే విధంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్ని ఉసిగొల్పడం

**కోడ్స్ :**

(A) I, II మరియు III (B) I, III మరియు IV

(C) I మరియు II (D) III మరియు IV

**46.** Given below are two statements, one labelled as Assertion (A) and the other labelled as Reason (R). Read the statements carefully and in the context of the two statements, identify the correct answer from the codes given below.

**Assertion (A)** : Lust for power puts the nations in continuous war.

**Reason (R)** : Realist theory advocates power as the mean and national interest as the end.

**Codes :**

(A) Both (A) and (R) are individually true and (R) is the correct explanation of (A)

(B) Both (A) and (R) are individually true, but (R) is not the correct explanation of (A)

(C) (A) is true, but (R) is false

(D) (A) is false, but (R) is true

Read the passage below and answer the questions **47-50** based on your understanding of the passage.

But the true virtue of human beings is fitness to live together as equals; claiming nothing for themselves but what they as freely concede to every one else; regarding command of any kind as an exceptional necessity, and in all cases a temporary one; and preferring, whenever possible, the society of those with whom leading and following can be alternate and reciprocal. To these virtues, nothing in life as at present constituted gives cultivation by exercise. The family is a school of despotism, in which the virtues of despotism, but also its vices, are largely nourished. Citizenship, in free countries, is partly a school of society in equality; but citizenship fills only a small place in modern life, and does not come near the daily habits or inmost sentiments. The family, justly constituted, would be the real school of the virtues of freedom. It is sure to be a sufficient one of everything else. It will always be a school of obedience for the children, of command for the parents. What is needed is, that it should be a school of sympathy in equality, of living together in love, without power on one side or obedience on the other. This it ought to be between the parents. It would then be an

**46.** క్రింద రెండు ప్రకటనలున్నవి. అవి ఒకటి ప్రతిపాదన (Assertion A) మరియు రెండు హేతువు (Reason R). వీటిని దృష్టిలో ఉంచుకొని సరియైన కోడును గుర్తించండి

**ప్రతిపాదన (A)** : అధికారం దాహం వల్లంగా దేశాలు నిరంతర యుద్ధంలోనికి పోతాయి

**హేతువు (R)** : యథార్థవాద సిద్ధాంతం శక్తిని ఒక సాధనమని జాతీయ ప్రయోజనాన్ని ఒక గమ్యమని వాదిస్తుంది

**కోడ్స్ :**

(A) (A) మరియు (R) రెండూ విడి విడిగా సరియైనవే మరియు (R) (A) కు సరియైన వివరణ

(B) (A) మరియు (R) రెండూ విడివిడిగా సరియైనవే కాని (R) (A) కు సరియైన వివరణ కాదు

(C) (A) ఒప్పు కాని (R) తప్పు

(D) (A) తప్పు కాని (R) ఒప్పు

క్రింది వ్యాఖ్యానాన్ని చదివి మీ అవగాహన ఆధారంగా **47** నుండి **50** వ ప్రశ్నల వరకు సమాధానలివ్వండి.

కాని మానవులకుండవలసిన నిజమైన సుగుణం ఇతరులతో సమానులుగా సహజీవనం సాగించగల యోగ్యత కలిగి ఉండటం. తాము ఏదైతే ఇతరులకు అనుమతిస్తారో అదే తప్ప ఇతరత్రా ఆశించకుండటం, ఏ రకమైన ఆధిపత్యాన్ని తాత్కాలికంగా అవసరపూర్తిగా మాత్రమే చేయడం, ఇతరులపై ఏకపక్షంగా ఆధిపత్య చలాయించడం కాకుండా వారితో ఆధిపత్య సంబంధం, అనుచరత్వ సంబంధం రెండూ కలిగి ఉండగలగడం నిజమైన సుగుణం. ఇలాంటి సుగుణానికి ఈ నాడున్న జీవన విధానం ఊత మివ్వడంలేదు. కుటుంబం నిరంకుశత్వానికి సంబంధించిన సుగుణ దుర్గుణాలు రెంటినీ పెంచి పోషించే పాఠశాలగా ఉంది. స్వేచ్ఛావాద దేశాల్లో (కూడా) పౌరసత్వం అనేది పాక్షిక సమానత్వాన్ని మాత్రమే ప్రసాదిస్తున్న సామాజిక పాఠశాలగా ఉంది. ఆధునిక జీవన విధానంలో పౌరసత్వానికి ఉన్న పాత్ర అత్యల్పం. దైనందిన అలవాట్లు, మనిషి నైజంలో మిళితమైన భావోద్వేగాలు పౌరసత్వ ఆదర్శాలకు దూరంగా ఉన్నాయి. కుటుంబాన్ని న్యాయబద్ధంగా నిర్మాణం చేస్తే అది స్వేచ్ఛానుగుణాలను వెదజల్లే విద్యాలయమవుతుంది. కుటుంబాన్ని న్యాయబద్ధంగా నిర్మించుకొంటే అది ఇతర వ్యవస్థలకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది పిల్లల్లో విధేయతను పెద్దల్లో ఆజ్ఞా పాటవాన్ని ఎల్లవేళలా పెంచగలుగుతుంది. ఇప్పుడు

exercise of those virtues which each requires to fit them for all other association, and a model to the children of the feelings and conduct which their temporary training by means of obedience is designed to render habitual, and therefore natural, to them. The moral training of mankind will never be adapted to the conditions of the life for which all other human progress is a preparation, until they practise in the family the same moral rule which is adapted to the normal Constitution of human society. Any sentiment of freedom which can exist in a man whose nearest and dearest intimacies are with those of whom he is absolute master, is not the genuine or Christian love of freedom, but, what the love of freedom generally was in the ancients and in the middle ages–an intense feeling of the dignity and importance of his own personality; making him disdain a yoke for himself, of which he has no abhorrence whatever in the abstract, but which he is abundantly ready to impose on others for his own interest or glorification.

**47.** Which one of the political ideologies come nearest to the true virtues of human beings as elucidated in the passage ?

(A) Anarchism (B) Feminism

(C) Liberalism (D) Totalitarianism

**48.** Which one of the following deformed social institutions breeds inequality in human society ?

(A) Authoritarian family

(B) Society

(C) Religion

(D) Citizenship

**49.** Which one of the following tendencies has ultimately triumphed in human society ?

(A) Desire to control and subjugate

(B) Cultivate the culture of authoritarianism

(C) Primacy of self

(D) Using family as a prototype of human society

**50.** Give suitable title to the passage

(A) Subordination in family

(B) Socialized mechanism of obedience

(C) Virtues of despotism

(D) Living together as equals

కావల్సింది సమానత్వం పట్ల సానుభూతి, ప్రేమపూర్వక సహజీవనానికి అవకాశం, అధికారం బాధ్యతలు అందరికీ సమానంగా ఉండే పాఠశాల. ఈ భావాలు తల్లిదండ్రుల్లోనూ ప్రతిఫలించాలి. ఈ సుగుణాన్ని ఆలంబనంగా చేసుకుంటే అది అన్ని ఇతర రకాల మానవ సహచర్యాలకు సాయపడుతుంది. ఇలా జరిగినప్పుడు పిల్లల మనోభావాలను, నడవడిని, విధేయతను తాత్కాలిక శిక్షణ ద్వారా తీర్చిదిద్దవచ్చు. ఇలా తీర్చిదిద్దడం జరిగినప్పుడు ఆ లక్షణాలు పిల్లల వ్యక్తిత్వంలో కలిసిపోతాయి. మానవ సమాజ మనుగడకు అవసరమయ్యే సాధారణ నైతిక నియమాల్ని కుటుంబంలో పాటించకుంటే మానవజాతి శిక్షణ యావత్తూ నిష్ప్రయోజకమవుతుంది. కుటుంబ శిక్షణ సమాజం మొత్తం శిక్షణకు పునాది కావాలి. ఒక మనిషి తనకుండే స్వేచ్ఛానుభూతిని అతని అనుచరుల పట్ల ప్రదర్శించకపోవడం సిసలైన క్రైస్తవ స్వేచ్ఛాభిలాష అనిపించుకోజాలదు. ఇలా చేయడం ప్రాచీన మధ్యయుగాల్లోని వ్యక్తి గౌరవం, వ్యక్తి ప్రాధాన్యతా అనుభూతివంటిదవుతుంది. తన మీద ఎవ్వరూ పెత్తనం చేయరాదని ఆశిస్తూనే ఇతరులపై పెత్తనం చేసి తన స్వీయ ప్రయోజనాల్ని, స్వీయ వైభవాన్ని పెంచుకోవాలనే కోరిక తగదు.

**47.** క్రింద ఇచ్చిన ఏ రాజకీయ భావజాలం పై వ్యాఖ్యలో విశదీకరించిన నిజమైన మానవ సుగుణాలకు దగ్గరగా ఉంది ?

(A) అరాచకవాదం (B) స్త్రీవాదం

(C) ఉదారవాదం (D) సర్వసత్తావాదం

**48.** క్రింది వాటిలోని ఏ వికృత సామాజిక వ్యవస్థ మానవ సమాజంలో అసమానతకు ప్రోది చేస్తుంది ?

(A) పెత్తందారీ కుటుంబం (B) సమాజం

(C) మతం (D) పౌరసత్వం

**49.** క్రింది ధోరణుల్లో ఏది మానవ సమాజంలో అంతిమ విజయాన్ని సాధించింది ?

(A) నియంత్రించి అణచి వేయాలనే కోరిక

(B) పెత్తందారీ సంస్కృతిని పెంచి పోషించడం

(C) స్వీయ ప్రాధాన్యత

(D) కుటుంబాన్ని మానవ సమాజపు అపరీక్షిత నమూనాగా (prototype) ఉపయోగించడం

**50.** పై వ్యాఖ్యకు క్రింది వాటిలో ఏది సరియైన శీర్షిక ?

(A) కుటుంబంలోని అధీనత్వం

(B) విధేయతకు సమాజీకృత యంత్రాంగం

(C) నిరంకుశత్వపు సుగుణాలు

(D) సమానులుగా సహజీవనంగావించుట

Space for Rough Work